NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | బుధవారం 3 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 120 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



# ఊరూరా ఆవిర్భావ సంబురం

**కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండావిష్కరణ**

**హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు**

**అమరవీరుల స్తూపం వద్ద నివాళులు**

**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**నిజామాబాద్**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహాలు, అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

**అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా**

ఖలీల్‌వాడి, జూన్ 2: కేసీఆర్ లేనిదే తెలంగాణ లేదని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిగాలతోపాటు ఆర్మూర్, రూరల్ మాజీ ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వినాయక్‌నగర్‌లోని అమరవీరుల పార్కులో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ.. తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. కేసీఆర్ తెలంగాణ సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమించారన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేసిఆర్ పాలనే బాగుందని అంటున్నారని తెలిపారు. రైతులకు ఆపద్బాంధవుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.

# విద్యపై వెచ్చించేది ఖర్చు కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడి



**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు ఎమ్మెల్యే భూపతి రెడ్డి భూమి పూజ**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అన్ని హంగులలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్**

**ప్రతి ఒక్కరికి ఉచిత నాణ్యమైన విద్య విద్యాభివృద్ధితో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**

**మాట మీద నిలబడే పార్టీ ఇందిరమ్మ కాంగ్రెస్.. రాముడి పేరుమీద బీజేపీ ఓట్లు దండుకుంటుంది**

**గత ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేశారు.. గతంలో కులాల వారిగా విద్యను విభజించారు**

**పదేళ్లలో టిఆర్ఎస్ చేసిందేమీ లేదు.. ఇది కేసీఆర్ బిడ్డనే చెబుతోంది**



# తెలంగాణ ఉనికిని, అస్తిత్వాన్ని, కనుమరుగు చేసేందుకు ఐక్యంగా కుట్రలు

**కేసీఆర్ అధికారంలో లేరనే ధైర్యంతోనే తెలంగాణ పై ఆంధ్రా నాయకుల కన్ను నాడు సోనియా గాంధీని 'బలిదేవత' అన్న రేవంత్ రెడ్డి.. నేడు 'తెలంగాణ ఇచ్చింది సోనియా' అనడం సిగ్గుచేటు**

**డిక్షనరీలో తెలంగాణ పదం లేదన్న బక్కని నరసింహులు.. నోరు మెదపని రేవంత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్**

**తెలంగాణ వస్తే 11 రోజులు అన్నం తినని పవన్ కళ్యాణ్, నేడు హైదరాబాద్ గడ్డపై మీటింగ్‌లు పెడతారా?**

**తెలంగాణ సోయి లేని వ్యక్తులు పాలనలో ఉన్నారు.. మరొక పోరాటానికి సిద్ధం కావాలని వేముల పిలుపు**

నిజామాబాద్ / బాల్కొండ: తెలంగాణ సమాజం ఎంతో పోరాడి, ఎందరో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి అస్తిత్వాన్ని కనుమరుగు చేయడానికి కొన్ని శక్తులు మళ్లీ కుట్రలు పన్నుతున్నాయని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

# విద్యపై వెచ్చించేది ఖర్చు కాదు .. భవిష్యత్తు తరాలకు పెట్టుబడి : ఎమ్మెల్యే

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు ఎమ్మెల్యే భూపతి రెడ్డి భూమి పూజ**
**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల**
**అన్ని హంగులలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్**
**ప్రతి ఒక్కరికి ఉచిత నాణ్యమైన విద్య**
**విద్యాభివృద్ధితో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**
**మాట మీద నిలబడే పార్టీ ఇందిరమ్మ కాంగ్రెస్**
**రాముడి పేరుమీద బీజేపీ ఓట్లు దండుకుంటుంది**
**గత ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేశారు**
**గతంలో కులాల వారిగా విద్యను విభజించారు**
**పదేళ్లలో టిఆర్ఎస్ చేసిందేమీ లేదు.. ఇది కేసీఆర్ బిడ్డనే చెబుతోంది**



**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి)జూన్ 2** విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని.. అందులో భాగంగానే ప్రతి ఒక్కరికి ఉచిత నాణ్యమైన విద్యను అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రతి నియోజకవర్గంలో నిర్మించతలపెట్టినట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలం మల్కాపూర్(ఎ) గ్రామంలో రూ. 200 కోట్లతో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి భూమి పూజ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వేద పండితుల మంత్రోచరణల నడుమ భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు విద్య బారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలలోనే చదువుకున్నానని గుర్తుచేశారు. అధునాతన హంగులలతో ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను రూ.200 కోట్లతో 20ఎకరాల విస్తీర్ణంలో నిర్మించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల వసతులు పాఠశాలలో కల్పించడం జరుగుతుందన్నారు. వసతి గృహం, క్రీడా మైదానం, మధ్యాహ్న భోజనం కోసం 1500 మంది కూర్చునే డైనింగ్ హాల్ తో పాటు ఇతరత్రా అన్ని సౌకర్యాలు ఇందులో ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.
గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కులాల వారిగా విద్యను విభజించారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ గత పదేళ్లలో చేసిందేమీ లేదని ఇది నేనంటున్న వ్యాఖ్యలు కావని కేసీఆర్ బిడ్డే అంటున్నారని పేర్కొన్నారు. ఇక బీజేపీ రాముడి పేరుతో రాజజోయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంకార్యక్రమ అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కొత్త బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా గ్రామంలో మొత్తం 78 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 59 గ్రౌండింగ్ పూర్తి చేసుకున్నాయి. రెండవ విడతలో సైతం అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపల్లి సాయిరెడ్డి, సర్పంచ్ ఫోరం రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు వాసు, బాగారెడ్డి, ఉమ్మాజి నరేష్, పొలసాని శ్రీనివాస్, అమృతాపూర్ గంగాధర్, ధర్మాగౌడ్, రాంచందర్ గౌడ్, శ్యాం సన్, మోహన్, ఫిషరీస్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ నీరజ-కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గుండారంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం.. ముఖ్య అతిథిగా పాలొన్న ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**గుండారంలో 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**26 గ్రౌండింగ్ పూర్తి.. 12 గృహప్రవేశాలు**



**నిజామాబాదు రూరల్ ( ప్రజా జ్యోతి) జూన్ 2** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ మండలం గుండారంలో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా రాయిస-ఫాతిమా ఇంటిని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా గ్రామంలో తొలివిడతలో మొత్తం 39 ఇండ్లు మంజూరు కాగా 26 గ్రౌండింగ్ పూర్తి చేసుకున్నాయి. ఇప్పటి వరకు 12 నూతన గృహప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపల్లి సాయిరెడ్డి, సర్పంచ్ ఫోరం రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు వాసు, బాగారెడ్డి, ఉమ్మాజి నరేష్, పొలసాని శ్రీనివాస్, అమృతాపూర్ గంగాధర్, ధర్మాగౌడ్, రాంచందర్ గౌడ్, శ్యాం సన్, మోహన్, ఫిషరీస్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 2** డిచ్ పల్లి మండలం కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్ జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమృతపూర్ గంగాధర్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాల ద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అగ్రానాయకురాలు సోనియా గాంధీ తన బర్త్ డే కానుకగా తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలు చూడలేక చలించిపోయి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి కేసీఆర్ తీసుకువెళ్లారని, బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చింది కేసీఆర్ అని ఆరోపించారు. కేసిఆర్ కు బుద్ధి చెప్పాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు,అసలు కడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మరో ప్రక్క సంక్షేమాన్ని అభివృద్ధిని ముందుకు తీసుకు వెళ్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిని సంక్షేమాన్ని రెండింటిని సమానంగా ముందుకు తీసుకు వెళుతున్నారని, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి రెడ్డి నాయకత్వంలో డిచ్పల్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో అమృతపూర్ గంగాధర్ తో పాటు, మెట్టు శాంసన్, సర్పంచ్ పోరంలో అధ్యక్షుడు గొట్టిపాటి వాసు బాబు , బర్దిపూర్ సర్పంచ్ కోట్ల భాస్కర్, సీనియర్ నాయకులు ధర్మ గౌడ్ , నీరడీ దేవరాజ్, మాజీ వైస్ ఎంపీపీ దండవుల సాయిలు, మైనారిటీ నాయకులు అమీర్ అలీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయిలో జనగణ సర్వే వేగవంతం చెయ్యాలి 6 లోపు పూర్తి చేయాలి ఎమ్మార్వో బాలయ్య

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్.2** ఇందల్వాయి మండలం కేంద్రంలోని నిర్వహిస్తున్న జనగణ సర్వేలో ఏ ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మార్వో బాలయ్య సూచించారు. సర్వే నిర్మలపై సంబంధిత సూపర్వైజర్లు ఎనిమినేటర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి సమగ్ర సర్వే నిర్వహించాలి అని తెలిపారు సర్వే కోసం వెళ్లిన సమయంలో ఏదైనా ఇంటికి తాళం వేసి ఉంటే సంబంధిత గ్రామ సర్పంచ్ తో సమన్యాయం చేసుకొని ఆ కుటుంబం వివరాలు సేకరించాలని 6లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సేకరించిన వివరాలను సూపర్వైజర్లు పరిశీలించి సర్వే డేటాను సక్రమంగా సింక్ చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేసి పూర్తి వివరాలతో కూడిన నివేదిక సూపర్వైజర్ల ద్వారా అందజేయాలని ఎమ్మార్వో బాలయ్య కోరారు. మండలంలోని ప్రతి కుటుంబ వివరాలు ప్రభుత్వ రికార్డులో నమోదు కావాలంటే అధికారులు సిబ్బంది సమన్యాయంతో పనిచేయాలని జనగణ సర్వేలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు



సూపర్వైజర్లు ఎలిమినేటర్లు పాల్గొన్నారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి బట్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 2** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బట్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు తెలంగాణ ప్రభుత్వం అడవి సంరక్షణ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో సహకారం అందిస్తుందని తెలిపారు. రాత్రింబగళ్లు శ్రమిస్తూ అడవి సంపద పరిరక్షణ కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇందల్వాయి అడవి పరిధిలో సుమారు 23 వేలఎకరాల విస్తీర్ణంలో అడవి ప్రాంతం ఉందని ఈ ప్రాంతంలో మొక్కలు పెంపకం ప్లాంటేషన్ కార్యక్రమాలు అడవి జంతువులకు తాగునీటి సౌకర్యాలు కల్పించడం నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడటం ఎందరో అమరవీరుల త్యాగాల ఉద్యమకారుల పోరాటాల ఫలితం అని రవి మోహన్ బాట్ పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను ఈ సందర్భంగా పురస్కరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడవి శాఖ సిబ్బంది అధికారులు సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 2** సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సిరికొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం సమీపంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు జాతీయ ఐక్యత కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.తెలంగాణ ఆవిర్భవించినా ప్రజలు ఆశించిన సామాజిక న్యాయం ఇంకా పూర్తిగా సాధ్యం కాలేదు. దొరల పాలన, గడిల పాలనకు ముగింపు పలికి, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే సామాజిక పరిపాలన తెలంగాణలో స్థిరపడాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో నక్క రాజేశ్వర్, ధర్పల్లి బాబురావు, పోతుగంటి మధు, చౌటుపల్లి ప్రభాకర్, కనగందుల గోపి, తలకట్ల గంగారెడ్డి, బచ్చు మారుతి, మాద రాజేందర్, ప్రశాంత్, అన్నారం శ్రీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

## ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 2**ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య ఎంపీడీవో అనంతరావు జాతీయ పథకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఎందరో మహానుభావుల త్యాగాల ఉద్యమకారుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదించిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ప్రతి ఒక్కరు స్పందించుకోవాలని వారికి ఘన నివాళులు అర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రాష్ట్ర పురోగతికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఉద్యమకారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ డిప్యూటీ మేడం తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులను సన్మానించిన,: ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి



**సిరికొండ( ప్రజా జ్యోతి)జూన్ 2** సిరికొండ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేసినపంచాయతీ కార్యదర్శుల బదిలీలలో భాగంగా ఇతర మండలాలకు బదిలీపై వెళ్తున్న పంచాయతీ సెక్రెటరీలకు మరియు ఇతర మండలాల నుండి సిరికొండ మండలానికి నూతనంగా విచ్చేసినటువంటి సెక్రటరీల కు ఈరోజు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బదిలీపై వెళ్లిన వారిలో రాహుల్, ప్రశాంత్, బొల్లిశేఖర్, జక్కు నికిత, కొండుక శ్రీధర్ ఉన్నారు. సిరికొండ మండలానికి నూతనంగా విచ్చేసిన వారిలో మానస, విజయ్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవోకే మనోహర్ రెడ్డి, ఎంపీవో తారాచంద్, ఏపీవో మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 2** సిరికొండ మండల కేంద్రంలోని ఎమ్మార్వో మరియు ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్రావు ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఆశించిన మేరకు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలంగాణ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మార్వో రవీందర్ రావు ఎంపీడీవో మనోహర్ రెడ్డి తెలియజేశారు

# గడ్కోల్ గ్రామంలోఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్** 2మండలంలోని గడ్కోలు గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్ర లత శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలను గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, రాష్ట్ర అభివృద్ధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుక శ్రీనివాస్, వార్డు సభ్యులు తలారి హేమంత్, గంభీరావుపేట్ అఖిల్, బుక్య గంగాధర్, కోమ్మేటి గంగాధర్, అరిగెల సావిత్రి, గుద్దేటి లక్ష్మి, మేకల సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగంపల్లి స్వామి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. హెడ్డింగ్: గడ్కోలు గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

# తెలంగాణ ఉనికిని, అస్తిత్వాన్ని కనుమరుగు చేసేందుకు ఐక్యంగా కుట్రలు



**ప్రజా జ్యోతి,బాల్కొండ జూన్ 2** కేసీఆర్ అధికారంలో లేరనే ధైర్యంతోనే తెలంగాణ పై ఆంధ్రా నాయకుల కన్ను నాడు సోనియా గాంధీని 'బలిదేవత' అన్న రేవంత్ రెడ్డి.. నేడు 'తెలంగాణ ఇచ్చింది సోనియా' అనడం సిగ్గుచేటు

డిక్షనరీలో తెలంగాణ పదం లేదన్న బక్కని నరసింహులు.. నోరు మెదపని రేవంత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్

తెలంగాణ వస్తే 11 రోజులు అన్నం తినని పవన్ కళ్యాణ్, నేడు హైదరాబాద్ గడ్డపై మీటింగ్‌లు పెడతారా?

తెలంగాణ సోయి లేని వ్యక్తులు పాలనలో ఉన్నారు.. మరొక పోరాటానికి సిద్ధం కావాలని వేముల పిలుపులి

నిజామాబాద్ / బాల్కొండ:తెలంగాణ సమాజం ఎంతో పోరాడి, ఎందరో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి అస్తిత్వాన్ని కనుమరుగు చేయడానికి కొన్ని శక్తులు మళ్లీ కుట్రలు పన్నుతున్నాయని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ బాల్కొండ మండల కేంద్రం లోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు.

2001వ సంవత్సరంలో కేసీఆర్ గారు మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు ఒంటిచేత్తో, ఒక్కరిగానే బయలుదేరారని వేముల గుర్తుచేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సూచించిన విధంగా---"సమీకరించు, బోధించు, పోరాడు" అనే సిద్ధాంతాన్ని ఆకలింపు చేసుకుని, 14 సంవత్సరాల పాటు అలుపెరుగని పోరాటం చేశారు. ఎలాంటి హింసకు తావులేకుండా, కేవలం ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారానే, ఎన్నికల్లో తెలంగాణ వాదాన్ని గెలిపించి, పార్లమెంట్ ద్వారా తెలంగాణను సాధించి పెట్టారని స్పష్టం చేశారు. నాడు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు భయపడి తెలంగాణకు అనుకూలంగా లేఖలు ఇచ్చేలా రాజకీయ అనివార్యతను సృష్టించిన ఘనత కేసీఆర్ గారిదేనన్నారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు పదేళ్ల పాలనలో ఊహించని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని కొనియాడారు.నాడు ?200 ఉన్న పెన్షన్‌ను ?2,000 కు పెంచి పేదల కడుపు నింపారు.పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు భారం కాకూడదని 'కళ్యాణలక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలను తెచ్చారు.ఆడబిడ్డ పుడితే 'కేసీఆర్ కిట్' ఇచ్చి ఆదుకున్నారు. బీడీ కార్మికులైన అక్కాచెల్లెళ్లకు కూడా పెన్షన్లు ఇచ్చారు.

రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంట్, వాగులు-వంకల్లో చెక్ డ్యామ్‌లు కట్టి భూగర్భ జలాలను పెంచారు. తద్వారా వరిధాన్యాల ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ స్థానానికి చేర్చారు.నాట్లు వేయడానికి ముందే పెట్టుబడి సాయం కింద 'రైతుబంధు', రైతు చనిపోతే ఆ కుటుంబానికి ?5 లక్షల 'రైతుబీమా' అందించిన ఘనత కేసీఆర్ గారిదే.కానీ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధును నాట్ల అప్పుడు కాకుండా, ఓట్ల అప్పుడు ఇవ్వాలని చూస్తోందని విమర్శించారు. "ఓట్లు ఉంటే రైతుబంధు, ఓట్లు లేకపోతే నో రైతుబంధు" అన్న చందంగా మార్చారని, రైతుబీమాను పక్కన పడేసి ఏదో కుటుంబ బీమా అంటున్నారని మండిపడ్డారు.తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బక్కని నరసింహులు ఆంధ్రాకు వెళ్లి చంద్రబాబు నాయుడు ముందర, ఆ మహానాడు సభలో "డిక్షనరీలోనే తెలంగాణ అనే పదమే లేదు" అని మాట్లాడటంపై వేముల తీవ్రంగా ధ్వజమెత్తారు. "తెలంగాణోడై ఉండి, ఇక్కడి పార్టీకి అధ్యక్షుడై ఉండి తెలంగాణ పదం లేదు అంటుంటే.. ఇక్కడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఖండించలేదు?" అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సైతం ఆ నాయకులను ఎందుకు నిలదీయడం లేదని అడిగారు.అలాగే ఆంధ్రా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ "మా కోనసీమలో కొబ్బరికాయలు ఎండిపోతుంటే తెలంగాణోళ్ల దిష్టి తగిలింది" అని వెటకారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలైన పులి కేసీఆర్ ఇవాళ ప్రభుత్వంలో లేదు కాబట్టే.. వీళ్లందరికీ ధైర్యం వచ్చి కుక్కలలా మొరుగుతున్నారని వేముల తీవ్ర పదజాలంతో దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ నైజాన్ని ఎండగడుతూ, 2004లో టీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుని, గెలవగానే తెలంగాణ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ఐదేళ్లు సాగదీసిందన్నారు. చివరికి 2009లో కేసీఆర్ చావో రేవో తేల్చుకునేలా 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలంగాణ అగ్నిగుండంలా మారితేనే సోనియా గాంధీ ప్రకటన చేశారని, కానీ మళ్లీ ఆంధ్రావాళ్లు బెదరగొట్టగానే వెనక్కి తగ్గారని గుర్తుచేశారు. మాట ఇచ్చి వెనక్కి తగ్గడం వల్లే వేలాది మంది తెలంగాణ బిడ్డలు నిరాశతో ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆ చావులకు కాంగ్రెస్, సోనియా గాంధీలే కారణమని స్పష్టం చేశారు.

నాడు తెలుగుదేశంలో ఉన్నప్పుడు సోనియా గాంధీని 'వేయి మంది బిడ్డలను బలిగొన్న బలిదేవత' అన్న ఇదే రేవంత్ రెడ్డి, ఇవాళ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని మాయమాటలు చెబుతున్నారని, ఇందులో ఏది నిజమో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం పార్లమెంట్‌లో "తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు (తెలంగాణ తల్లిని చంపి తెలంగాణను ఇచ్చారు)" అని మాట్లాడారని గుర్తుచేశారు ఇవాళ అధికారంలో ఉన్న పెద్దలకు తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదని, అందుకే వారికి తెలంగాణపై సోయి (అవగాహన) లేదని ప్రశాంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ, రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్.. వీరంతా ఒకటై మోసం చేస్తూ తెలంగాణ ఉనికినే లేకుండా చేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఉద్యమకారుడిగా, ఉద్యమంలో పనిచేసిన వ్యక్తిగా నా గుండె తరుక్కుపోతోంది. మనమందరం చాలా జాగ్రత్తగా, కమిట్‌మెంట్‌తో వ్యవహరించవలసిన సమయం వచ్చింది. తెలంగాణ ఉనికి ప్రశ్నార్థకం అవుతున్న వేళ, ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలి. ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తిని తీసుకొని, ఉనికిని కాపాడుకోవడానికి అవసరమైతే మరొక తెలంగాణ ఉద్యమానికి, పోరాటానికి ప్రతి బిడ్డా సన్నద్ధం కావాలని వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ శోభారాణి

**సదాశివనగర్, జూన్ 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించగా, విద్యార్థినులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షలు ఉన్నాయని పేర్కొన్నారు. యువత తెలంగాణ చరిత్రను తెలుసుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి అందిస్తున్న ప్రాధాన్యత వల్ల విద్యార్థినులకు మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్య,



వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతుల రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందన్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## లింగాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రాజిరెడ్డి హత్య అత్యంత దురదృష్టకరం.



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)** బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.

కామారెడ్డి పట్టణ పరిధిలోని 9వ వార్డు లింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండారి రాజిరెడ్డి హత్య అత్యంత విషాదకరమైన, బాధాకరమైన ఘటన అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. మంగళవారం రాజిరెడ్డి నివాసానికి వెళ్లిన షబ్బీర్ అలీ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. బండారి రాజిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా లింగాపూర్ గ్రామానికి కూడా లోటని అన్నారు. రాజిరెడ్డి హత్యపై పూర్తిస్థాయి విచారణ జరిపి ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితులను చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి వెంట నిలుస్తుందని స్పష్టం చేశారు. రాజిరెడ్డి కుటుంబం ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ వారికి అండగా నిలవాలని షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అనంతరం రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన షబ్బీర్ అలీ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ బాధను తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్. గూడెం శ్రీనివాస్ రెడ్డి, రాజగౌడ్, వైద్యకిషన్ రావు, బండారి యాదవ రెడ్డి,మీసాల రమేష్, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, షబ్బీర్ ఆలీ వెంట ఉన్నారు.

## మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజా జ్యోతి,ఏర్గట్ల, జూన్ 2:**ఏర్గట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ప్రజలు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేశారు. మండల కేంద్రంలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువబోమని నాయకులు పేర్కొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాజ్యోతి ,ఏర్గట్ల, జూన్ 2:**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈరోజు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఏర్గట్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి అధ్యక్షతన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసీ చైర్మన్ రాధారం నాగరాణి, గ్రామ ఉప సర్పంచ్ సున్నం లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు మునురుద్దీన్, ప్రసాద్, రాజశేఖర్, సమిత,సబ్బాని శ్రీనివాస్, విజయకుమార్, రాజేందర్, రాజనర్సయ్య, గంగాధర్, ప్రవీణ్, గంగ మోహన్, నరేష్, ట్వింకిల్, శ్యామల మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రుద్రూర్, జూన్ 2(ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం,తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం,బీజేపీ పార్టీ కార్యాలయం,బస్టాండ్ ప్రాంగణంలో స్థానిక మండల ప్రజా ప్రతినిధులు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్,ఉప సర్పంచ్ షేక్ నిస్సార్,తహశీల్దార్ తారాబాయి,ఎస్సై సాయన్న, స్థానిక మండల ప్రజాప్రతినిధులు పత్తి రాము,మేక వెంకన్న,వడ్ల నరేష్,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## రుద్రూర్ లో బడి బాట కార్యక్రమం



**రుద్రూర్, జూన్ 2 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని పిఎంశ్రీ ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయురాలు మంగళవారం బడి బాట కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులతో ర్యాలీ చేపడుతూ అవగాహన కల్పించారు.ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనంతో పాటు విద్య బోధన బోధిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్,ఉప సర్పంచ్ షేక్ నిస్సార్,వార్డ్ మెంబర్లు,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వన్నెల్ బి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**ప్రజా జ్యోతి,బాల్కొండ జూన్ 02** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాల్కొండ మండలం లోని వన్నెల్ బి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ బక్కూరి వినోద వార్డు సభ్యులతో కలిసి జాతీయ జెండానావిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కై పన్నెండు వందల మంది ప్రాణ త్యాగం చేసారని దీనితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ బక్కూరి వినోద, ఉపసర్పంచ్ బక్కూరి భూమేశ్వర్, వార్డు వార్డు సభ్యులు రాజుల రామనాథం, నాగులపల్లి దేవేందర్, రత్నపురం సాయన్న, జలంధర చౌటి, అమృత, చౌటి కళ్యాణి, గ్రామపంచాయతీ సెక్రెటరీ మహేష్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కారోబార్ భూషణ్,అంగన్వాడీ టీచర్లు , ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారుడికి సన్మానం

**బీర్కూర్, ప్రజా జ్యోతి, జూన్ 02** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు కానూరి భరత్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ గ్రామ యువకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కానూరి భరత్ కుమార్ చేసిన కృషి యువతకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయనకు సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, గంజాయి రాజు, పర్సు రాజు, కృష్ణ, తరుణ్, నాగరాజు, అనిల్ , పాల్గొన్నారు.



## నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

**బీర్కూర్, ప్రజా జ్యోతి, జూన్ 02** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల గంగాధర్, అధ్యక్షుడిగా దుర్గం సాయిలు, ఉపాధ్యక్షులుగా కే. నారాయణ, ఏ. గాంధీ, ప్రధాన కార్యదర్శిగా పుల్లేని విట్టల్ , కోశాధికారిగా పుల్లేని సునీల్, కార్యదర్శిగా కుమ్మరి అశోక్, కార్యవర్గ సభ్యులుగా ఎం. నగేష్, ఎస్. బాలకృష్ణ, ఎన్. శ్రీనివాస్, కే. కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దుర్గం సాయిలు, ప్రధాన కార్యదర్శి పుల్లేని విట్టల్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధి, విలేకరుల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని జర్నలిస్టులందరినీ ఐక్యంగా తీసుకుని ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.



## వేసవి ఫుట్బాల్ లీగ్ మ్యాచ్

**రామారెడ్డి జూన్02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన ఆర్ఎస్ఎల్ సెసన్ -2 ఫుట్బాల్ టోర్నమెంట్ రామారెడ్డి లో నిర్వహించగా ఈ యొక్క పోటీలో మొత్తం ఆరు జట్లు పాల్గొన్నాయి. ఒక్కో జట్టు ఐదు మ్యాచ్లు ఆడడం జరిగింది. చివరగా విజేతలు ఓం ఆడియో డీజే ఫుట్బాల్ క్లబ్ గెలుపొందడం జరిగింది. ప్రైసెస్ యజమాని నోముల మహేష్ (బొంబాయి) కాగా జెర్సీ స్పాన్సర్ బై ఆయుధి రాజేందర్, రన్నర్ స్టార్ ఫుట్బాల్ క్లబ్ బ్రాంచెస్ యజమాని పి. గణేష్, ఈ యొక్క సమ్మర్ లీగ్ మ్యాచ్లో గెలవడం జరిగింది.



## పోసానిపేట్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**రామారెడ్డి జూన్ 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఆదేశానుసారంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు టంకరి రవి, గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, మాజీ రైతుబంధు అధ్యక్షులు సిహెచ్ తిరుపతి, పోతుల లింగారెడ్డి, సుతారి సురేష్, టంకరి రాజేందర్, ఎరుకలి గంగాధర్, మరియు బుచ్చి బాలయ్య, తెడ్డు దినేష్, మాజీ ఉపసర్పంచులు సుతారి నరేష్ మేర రవీందర్ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ బండి రాములు వడ్లూరి శంకర్ బండి ధర్మయ్య శ్రీకాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాలబైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు



**రామారెడ్డి జూన్ 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం సింధూర పూజలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ముగ్గురు చెల్లించుకున్నారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు బోధన్ ఎమ్మెల్యే రెడ్డి ఆదేశాలమేరకు..

**ప్రజా జ్యోతి బోధన్. మే. 2..** నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పేదవారికి ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను ఈరోజు మున్సిపల్ చైర్మన్ పద్మజా శరత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు కటింగ్ చేసి లబ్ధిదారులకు ఇంట్లోకి ప్రవేశం కల్పించారు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మన 35 వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బోధన్ మున్సిపల్ ఛైర్పర్సన్ పద్మశారత్ రెడ్డి గారు మరియు ప్రజా ప్రతినిధులు వార్డ్ ఆఫీసర్ అనిల్ గారు పాల్గొనడం జరిగింది.



## బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)** కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని బదిలీ పై వెళుతున్న అధికారులను జ్ఞాపికను అందించి సన్మానించారు జిల్లా గ్రామీణ సంక్షేమ అధికారి (డీజీడబ్ల్యూఓ) ఎం. సతీష్ ,, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి (డీబీసీడీఓ) కె. జయరాజ్ బదిలీలు జరిగిన సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న అధికారుల సేవలను కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వారు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి భవిష్యత్ బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎం. సతీష్ , కె. జయరాజ్ ని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు వారి సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలియజేశారు.



## కామారెడ్డి జిల్లా వాసుకి తెలంగాణ రత్న అవార్డు..!

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పరిద్ పేట్ గ్రామానికి చెందిన ఉద్యమ నాయకుడు జాతీయస్థాయి తెలంగాణ రత్న అవార్డు 2026. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పారామట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఈ అవార్డు ప్రకటించినట్లు ఇండియా చీఫ్ దాసరి స్వప్న మహేష్ తెలిపారు. ఉద్యమ సమయంలో పాటలు, ఆటలతో చైతన్యపరిచారు. ఉద్యమ గాయకుడు కి అరుదైన అవార్డు లభించడంతో ఆ గ్రామస్తులు, జిల్లావాసులు అభినందనలు తెలుపుతున్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు: సబిడి రమేష్

**బాన్సువాడ ఆర్‌సి, జూన్ 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు తెలంగాణ స్తూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాహెర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సబ్బిడి రమేష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు సంగమేశ్వర్ తదితర నాయకులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**రామారెడ్డి జూన్ 02 (ప్రజా జ్యోతి)** కేసీఆర్ 14 ఏళ్ల ఉద్యమం చేసి తెలంగాణ సాధించిన తెలంగాణ నాయకుడు అంతేకాకుండా ఇప్పటి వరకు కూడా కేసీఆర్ చేసిన పనులు ఏ ఒక్కటి కూడా మరువలేక పోతున్నాము ఇప్పుడు వచ్చేది కూడా మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఖచ్చితంగా గెలుపు పొందుతారు. కేసీఆర్ అంటే ఒక తెలంగాణ తెలంగాణ అంటే ఒక కెసిఆర్ ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో జండా ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవేయడం జరిగింది. సీనియర్ నాయకులు పాల మల్లేష్, కందూరి రాజయ్య, ఉపాధ్యక్షులు కె. నరేష్,వీ లింగం, పెద్ద లింగం, గొల్ల నవీన్, బీరయ్య, గొల్ల నారాయణ, రాజయ్య, యూత్ అధ్యక్షులు జే సుమన్, కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 2** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీలను స్మరించుకుని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మారింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చాట్ల నరేష్, డిసిసి డెలిగేట్ తమ్మి కపిల్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనికరపు గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి అరుట్ల రమేశ్, మండల ఉపాధ్యక్షులు జక్క రాజలింగం, సీనియర్ నాయకులు పెనుగొండ,హనుమంత్ మేక నరేందర్,పాల గంగాధర్, పుట్టవత్రి పురుషోత్తం, ఆడేపు రవీందర్, భూపి రెడ్డి చైనీ నగేష్, చిల్వేరి లక్ష్మీనారాయణ,ఎండి అక్బర్,అజయ్,అవధూత సావిన్ మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 2** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు శరత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రహిమొద్దీన్, ప్రసాద్,చిలివేరి స్వామి, చిన్నదాస్,శ్రీనివాస్,ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లయన్స్ భవనంలో కంటి వైద్య శిబిరం

**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 2** బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పుణ్యరాజు 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, జోనల్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, కోశాధికారి వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఆర్డీవో.ఎం. విజయ కుమారి....

**ప్రజా జ్యోతి .బోధన్ జూన్ 2 :** నిజామాబాద్ జిల్లాబోధన్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ విజయకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. న్యాయస్థానంలో ఐదవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వరూధిని, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత లు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విట్ఠల్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జాదవ్ కృష్ణ జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలులో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, న్యాయవాదులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అక్రమ దుకాణలను తొలగించాలి...

కమీషనర్ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు..



**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 02..**దభారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో బోధన్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వేసిన దుకాణ కోకలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ సిబ్బంది కక్షపూరితంగా హిందువుల దుకాణాలు తొలగించాలని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. తొలగిస్తే బోధన్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఉన్న అన్ని దుకాణాలు తొలగించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ జాదవ్ కృష్ణ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్స్ కొలిపాక రేణుక బాలరాజు, రాజుల దేవి లక్ష్మీ పూజిత పవన్, గుంత అబ్బవ్వ, గుంత గంగాధర్, మాజీ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, బీజేవైఎం ప్రెసిడెంట్ గౌతమ్ గౌడ్, దుర్గాప్రసాద్, చరణ్ చింటూ, శ్రీనివాస్, అనిల్, విజయ్, కస్పలింగం భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 విజేతగా అభిరుచి టైటన్

ఆర్థిక సహాయం అందచేసిన ఎస్ ఆర్ ఫౌండషన్

**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 2** బీబీపేట్ మండల కేంద్రంలో గత వారం రోజుల నుండిబీబీపేట్ ప్రీమియర్ లీగ్ 1 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఇట్టి ప్రీమియర్ లీగ్ లో రిజిస్ట్రేషన్ ఉన్న ప్లేయర్స్ మాత్రమే ఆడడం జరిగింది. మరియు ఈ టోర్నమెంట్లో నలుగురు ఫ్రాన్చైస్ ఓనర్స్ ప్లేయర్స్ ని వేలం పాటద్వారా కొనడం జరిగింది, 1.సర్పంచ్ ఆర్మీ, (కోనాపూర్ రాజేష్), 2.అభిరుచి టైటాన్స్, (ఎ.రాజ్ కుమార్), 3. జి.ఎస్ రైజెస్, (బాబా ఫక్రుద్దీన్) 4.సన్రైజర్స్ బీబీపేట్, (రాజ్ కిరణ్, శ్రావణ్, నవీన్). నాలుగు టీములు ఆడడం జరిగింది. ఇట్టి బీబీపేట్ ప్రీమియర్ లీగ్ సీజన్1 క్రికెట్ టోర్నమెంట్ కి ఎా.=ఫౌండేషన్ అధినేత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి టోర్నమెంట్ నిర్వహించడానికి 30,00 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది, ఇట్టి లీగ్ మ్యాచ్ లో విజేతగా అభిరుచి టైటన్స్ నిలిచింది. విజేత జట్టు ను ఎస్ ఆర్ ఫౌండషన్ సభ్యులు సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎా. =ఫౌండేషన్ సభ్యులు కప్పెర రవీందర్ రెడ్డి, (మాజీ వైస్ ఎం.పీ.పీ), సైదు గారి అశోక్ గౌడ్, బోదాస్ సాయికుమార్, నీల స్వామి, కోనాపూర్ సర్పంచ్ రాజేష్, మల్కాపూర్ సర్పంచ్ నాగరాజ్ మరియు క్రికెట్ ప్లేయర్స్ మరియు క్రికెట్ అభిమానులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది




# గ్రామసభల నిర్వహణపై ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

– ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)**
జూన్ 3 నుంచి 12 వరకు నిర్వహించనున్న గ్రామసభలపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.
గ్రామసభల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలు, ప్రజల సమస్యల స్వీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పురోగతి తదితర అంశాలపై ముఖ్య కార్యదర్శి అధికారులకు మార్గనిర్దేశం చేశారు.గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, జిల్లా స్థాయి వ్యవసాయ, నీటిపారుదల, ఇంధన, పంచాయతీరాజ్ ఠ గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కోటాలపల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బతుకమ్మ సంబరాలు
పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్

**కామారెడ్డి, రూరల్ జూన్ 2 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని కోటాలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పనుల వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళలు బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఉప సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కల్లూరి గంగయ్య, జొనకంటి లత లింగం, జొనకంటి బాలయ్య, ఆకుల గీత లింగం, బచ్చుగారి రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కార్మికులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



# క్యాసంపల్లి తండా గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం, దుస్తుల పంపిణీ

**కామారెడ్డి, రూరల్ జూన్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తండా గ్రామంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.
కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు చేసిన త్యాగాల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తున్న సిబ్బంది సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి అభినందించారు. అలాగే గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులను అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు కలిసి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో గ్రామ స్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సుకన్య ఆయాలు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని అన్నారు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, రహదారులు వంటి రంగాల్లో తెలంగాణ రాష్ట్రం విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పాలకవర్గ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, సుకన్య ఆయాలు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ, అమరవీరుల స్మరణ, గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం, దుస్తుల పంపిణీ కార్యక్రమాలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వేడుకలను ముగించారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





-- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**రామారెడ్డి జూన్ 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 2న ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తారు. 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పాటుచేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మువ్వన్నెల జెండాను ఎగరవేయడం జరుగుతుంది. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం లలో, ఆయాగ్రామపంచాయతీలలో, రైతు వేదికల ప్రాంగణంలో, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో, మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఉన్న అంగన్వాడి సెంటర్ లలో, ప్రభుత్వ ఆసుపత్రిలలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా మువ్వన్నెల జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు అధికారులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

-- తాసిల్దార్ ఉమలత



**రామారెడ్డి జూన్ 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ ఉమలత మలత, జాతీయ పతాక జెండాను ఆవిష్కరించడం జరిగింది. తదుపరి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గురించి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా అధికారికంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలంగా ఏర్పడిన ఈ చారిత్రాత్మక రోజును పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (రాష్ట్ర అవతరణ దినోత్సవం) గా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా జరుపుకుంటారు. అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, సీనియర్ కాంగ్రెస్ నేత వి హనుమంతరావు హాజరయ్యారు. కామారెడ్డికి విచ్చేసిన టిపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విహెచ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. కామారెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విహెచ్ ను కలిసి శాలునాతో సన్మానం చేసి వెంకటేశ్వర స్వామి మెమంటో ను అందించారు. ఈ సందర్బంగా కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి హెచ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అంతకు ముందు హౌజింగ్ బోర్డు కాలనీలో గల తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, డీడీసీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సెక్రటరీలు, జూలూరు సుధాకర్,నిమ్మ విజయకుమార్ రెడ్డి, సబ్బాని హరికృష్ణ,మున్సిపల్ కౌన్సిలర్, గడ్డమీది మహేష్, తాటి ప్రసాద్ లావణ్య, క్రిడా అధ్యక్షులు నర్సాగౌడ్,మాజీ కౌన్సిలర్లు, సలీం,రంగ రమేష్ గౌడ్, కామారెడ్డి సేవాదళ్ యూత్ అధ్యక్షులు, నర్సుల మహేష్,అరుణ్, రాహుల్, శశి,ఉన్నారు

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సేఫ్టీ కిట్లు, దుస్తుల పంపిణీ -- ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరణ



**కామారెడ్డి రూరల్, జూన్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో మంగళవారం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం మరియు గ్రామంలోని పలు ప్రాంతాలు తెలంగాణ జెండాలు, అలంకరణలతో కళకళలాడాయి. ఉదయం నుంచే గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు. మొదట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేక మంది అమరవీరుల త్యాగాలు, విద్యార్థుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ప్రతి వర్గం ప్రజలు తమవంతు పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని అన్నారు. అనంతరం గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో సేవలందిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు మరియు సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి ప్రత్యేకంగా సన్మానం నిర్వహించారు. సేఫ్టీ కిట్లలో గ్లౌజులు, మాస్కులు, బూట్లు, రిఫ్లెక్టివ్ జాకెట్లు తదితర భద్రతా సామగ్రిని అందజేశారు. విధులు నిర్వహించే సమయంలో సిబ్బంది ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు రామాగౌడ్, ఆనంద్‌రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అదేవిధంగా చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్ర, ఉద్యమంలో విద్యార్థుల పాత్ర, అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఒక చారిత్రాత్మక ఘట్టమని, నేటి విద్యార్థులు తెలంగాణ చరిత్రను తెలుసుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఉద్యమ చరిత్రపై అవగాహన కల్పించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, తెలంగాణ రాష్ట్ర గొప్పతనాన్ని తెలియజేసే ప్రసంగాలు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందిస్తూ విద్యతో పాటు సామాజిక బాధ్యతలను కూడా అలవరుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, రైతులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ, అమరవీరులకు నివాళు లర్పణ, పంచాయతీ సిబ్బందికి సేఫ్టీ కిట్లు మరియు దుస్తుల పంపిణీ, పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి మరింత ముందుకు సాగాలని, గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలు ఉత్సాహంగా వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని నాయకులు పిలుపునివ్వడంతో కార్యక్రమం ముగిసింది.

# ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యాదయ్యకు సన్మానం

**కామారెడ్డి రూరల్ జూన్ 2 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన సీనియర్ జర్నలిస్టు యాదయ్యను రాజంపేట మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బాలకృష్ణతో పాటు మండల సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన యాదయ్య నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ మరింత బలోపేతం కావాలని, జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని ఆయన అన్నారు. రాజంపేట మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు యాదయ్య జిల్లాస్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. సన్మానానికి స్పందించిన యాదయ్య తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు.



ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సామాజిక బాధ్యతలను నిర్వర్తించడంలో అసోసియేషన్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రమేష్, ఆరుగొండ స్వామి, నర్సింలు, సురేష్, మండల పరిషత్ సిబ్బంది, పలువురు జర్నలిస్టులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని యాదయ్యకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా, జిల్లా అధ్యక్షుడిగా యాదయ్య విజయవంతంగా సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రెప రెప లాడిన మువ్వన్నెల జండా

**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 2** బీబీపేట్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి, తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్, చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. తెలంగాణ సాధన కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికీ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల సద్విక సాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక ఎన్నో త్యాగాలు, మారేందరియో ప్రాణ బలి దానాలు ఉన్నాయని పేర్కొన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులు, నిత్యావసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది. అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాయలాలలో తహసీల్దార్ కార్యాలయం, యం పి డీ ఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి,, రైతు వేదిక,ప్రాంగణం లలో, జాతీయ జండా ఆవిష్కరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

తహసీల్దార్ రేణుక చౌహాన్



**గాంధారి, జూన్ 2 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధారి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం జాతీయ పతాకాన్ని తహసీల్దార్ రేణుక చౌహాన్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటాలు, అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశ 29వ రాష్ట్రంగా అవతరించిందని పేర్కొన్నారు.తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట

**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 2** బిబిపేట్ మండల కేంద్రంలోని మల్కాపూర్ గ్రామంలో ఐ సి డి ఎస్ దోమకొండ గారి ఆధ్వర్యంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం రోజున అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల



హెడ్మాస్టర్ మానస మాట్లాడుతూ మూడు సంవత్సరముల నుండి ఐదు సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా సమగ్ర అభివృద్ధి ఉంటుందని కావున ప్రాథమిక పాఠశాలలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య అందించడంతో పిల్లల్లో శారీరక అభివృద్ధితోపాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అనుభవాల ద్వారా చిన్నారులు నేర్చుకుంటారన్నారు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో యూనిఫామ్స్, ఫ్రీ స్కూల్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీలేఖ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు వసంత, పర్యవేక్షకురాలు సుశీల, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొనడం జరిగింది

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన గూడెం గ్రామం

గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ
పాల్గొన్న సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్




సెక్రటరీ సంగీత

**కామారెడ్డి రూరల్, జూన్ 2 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, ఉప సర్పంచ్ కొండి అశోక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడిన ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. వేడుకల్లో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులను అందజేసి వారి సేవలను అభినందించారు. గ్రామ పరిశుభ్రత, అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# క్యాసంపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జెండా ఆవిష్కరణతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

**కామారెడ్డి రూరల్, జూన్ 2 (ప్రజాజ్యోతి):** పాల్గొన్న సర్పంచ్ అడప శ్యామ్ సెక్రటరీ చంద్రకళ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యత, రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ గ్రామ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పారిశుధ్యం, పరిశుభ్రత, ప్రజాసేవ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తిస్తూ వారికి నూతన దుస్తులను అందజేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు.

కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.




ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్ర ఆవిర్భావ విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# షాబ్దిపూర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు, సేఫ్టీ కిట్ల పంపిణీ

**కామారెడ్డి రూరల్, జూన్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని షాబ్దిపూర్ గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు.

అనంతరం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రం సాధించిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు, సేఫ్టీ కిట్లను అందజేశారు. సిబ్బంది ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.



ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగంపల్లి, అసిస్టెంట్ రవి గ్రామంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య చర్యలపై వివరించారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ చరిత్ర, ఉద్యమ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగంపల్లి, అసిస్టెంట్ రవి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, తెలంగాణ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

**కామారెడ్డి రూరల్, జూన్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని లింగయ్యపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ రాజయ్య ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో గ్రామస్థులు సహకరించాలని సర్పంచ్ రాజయ్య పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి వారికి దుస్తులను అందజేశారు. సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడుతూ గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో



సాగగా, ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# రాఘవ పూర్ గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాల్గొన్న సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్

జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న గ్రామస్తులు

**కామారెడ్డి రూరల్, జూన్ 2 (ప్రజాజ్యోతి):** దతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని రాగాపూర్ గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన వీరుల సేవలను కొనియాడుతూ తెలంగాణ సాధించిన ప్రగతి, అభివృద్ధిపై నాయకులు మాట్లాడారు.

గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ జెండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, రాష్ట్ర



సాధన ఉద్యమంపై ప్రసంగాలు చేశారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవీలత, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, ఆశా వర్కర్లు, వివిధ శాఖల ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తోందని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవం ప్రతిబింబించేలా గ్రామంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

## శాతవాహనలో మొదలైన మహిళా వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలు-26

**వ్యాయామ విద్యతో మహిళలకు బంగారు భవిష్యత్తు : ఆచార్య ఉమేష్**

**కరీంనగర్ :** కరీంనగర్ లో శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వ్యాయామ విద్య-2026 ప్రవేశ పరీక్షలను మూడవ రోజు విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మహిళలకు 100 మీటర్ల పరుగు పందెంతో పోటీలు ప్రారంభించి మాట్లాడుతూ మహిళలకు వ్యాయామ విద్య సువర్ణ అవకాశాలు కల్పిస్తుందని అనేక కళాశాలలో వ్యాయామ అధికారులుగా వారు సేవలందించవచ్చని మహిళల సీట్ల సంఖ్య పురుషులతో పోలిస్తే ఎక్కువని ఉపాధి అవకాశాలు కూడా చాలా మెరుగ్గా ఉన్నాయని మహిళా అభ్యర్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సింథటిక్ ట్రాక్ నిర్మాణం పూర్తయినట్లయితే వచ్చే సంవత్సరం నుండి సాయంత్రం కూడా పరీక్షలు ఫ్లడ్ లైట్స్ వెలుగులో నిర్వహించుకోవడానికి వీలవుతుందని, అత్యాధునిక ట్రాక్ నిర్మాణం కొరకు కసరత్తులు ప్రారంభించామన్నారు. వ్యాయామ విద్య పరీక్షలలో ప్రతిభ చాటుతూ తెలంగాణ పిఈసెట్ 2026 కి అర్హత సాధించాలని కోరారు.వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షల కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులకు అన్ని సౌకర్యాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని ఉదయం 6:30 వరకు పరీక్షలు ప్రారంభమౌతాయని, చివరిరోజు కావడంతో ఆలస్యం కాకుండా రావాలని తెలిపారు.మూడవ రోజు బ్యాచిలర్ వ్యాయామ విద్యలో 495 దరఖాస్తు చేసుకోగా అందులో 368 మంది ప్రవేశ పరీక్షలో పాల్గొనగా 127 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని అలాగే డిప్లమా వ్యాయామ విద్యలో 186 మంది దరఖాస్తు చేసుకోగా 124 మంది పరీక్షలకు హాజరవుగా 62 మంది గైర్హాజరయ్యారని శారీరిక సామర్థ్య పరీక్షల్లో భాగంగా మహిళా అభ్యర్థులు 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించామని శరీర నైపుణ్య పరీక్షలకు సంబంధించి ఫుట్ బాల్ , వాలీబాల్, ఖో ఖో,క్రికెట్ కబడ్డీ పరీక్షలు నిర్వహించి నైపుణ్య పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు.ఈ వ్యాయామ విద్య పరీక్ష మూడవ రోజు శాతవాహన స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. కృష్ణ కుమార్, డాక్టర్ దీప్లా, డాక్టర్ జగన్, డా. సునిల్ రావు,ఆచార్య సునీల్ కుమార్, శాతవాహన పీడీ విజయ్ కుమార్,వివిధ విశ్వవిద్యాలయ వ్యాయామ అధికారులు, వ్యాయామ శిక్షకులు పాల్గొని పరీక్షలను నిర్వహించారు.

## కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కరీంనగర్ :** అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానం గర్వకా రణం..2014 జూన్ 2న సాకారమైన తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం అభివృద్ధి, సంక్షేమం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి ప్రతీకగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని మంత్రి అన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు, ప్రతి తెలంగాణ బిడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతోం దని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్-2047తో ప్రపంచ ఆర్థిక శక్తిగా రాష్ట్రంతెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 దిశానిర్దేశక పత్రాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాల ను పెంచడం, సంపద సృష్టించడం, ఆ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రజల భద్రత,శాంతి పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,ఏ.ఓ పద్మ,సి.ఐ శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, రవీందర్, మొగిలి, రవి, ఆర్.ఐలు మధుకర్,సురేష్,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కవితకు బీజేపీ కౌంటర్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ విభేదాల మంటలు రాజుకుంటున్నాయి. ఇటీవల కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రక్షణ సేన నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ నేతలను ఉద్దేశించి ఆమె చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య పొలిటికల్ హీట్‌ను పెంచాయి. దీనిపై భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి గట్టిగా కౌంటర్ ఇవ్వడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. తెలంగాణ రక్షణ సేన (ఙఖీూ) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏపీ నేతలను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు. మేము అధికారంలోకి రాగానే ఇక్కడున్న ఆంధ్రా నాయకుల విగ్రహాలను పగలగొట్టి, వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయవాడకు పార్సిల్ చేస్తాం అంటూ ఆమె తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ పెట్టాలనుకోవడంపై మండి పడుతూ.. ముందు ఆయన తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ నేతలు ఇక్కడికి వచ్చి పెత్తనం చేయాలని చూస్తే పళ్లు రాలగొడతామంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి.కవిత చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ

# ఇస్రోజీవాడి గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

**కామారెడ్డి రూరల్, జూన్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని పాఠశాలలో కూడా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత, మౌనికతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, రాష్ట్ర సాధన ప్రస్థానంపై విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసి వారి సేవలను అభినందించారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, ఏఈఓ దేవేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా



కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధిని ప్రతి గ్రామానికి చేరవేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, గ్రామ ప్రజలందరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి

# గర్గుల్ గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పంచాయతీ, పాఠశాల, పల్లె దవాఖానలో జెండా ఆవిష్కరణ**

**పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ**

**పాల్గొన్న గ్రామ సర్పంచ్ చింతల దివ్య డీసీసీ సెక్రెటరీ రవితేజ గౌడ్**

**కామారెడ్డి రూరల్, జూన్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసి వారి సేవలను అభినందించారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణలో




పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని వాటర్ వర్క్స్ ఆవరణలో కూడా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, రాష్ట్ర సాధన ప్రస్థానంపై ప్రసంగాలు చేసి ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామంలోని పల్లె దవాఖానలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తమ వంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్, శంకర్ గౌడ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభ, పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవం ఉట్టిపడేలా కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**--రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**--జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి.**

సదాశివనగర్, జూన్ 02 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జూన్ 2న ప్రభుత్వ ఆదేశానుసారం ఎమ్మెల్యే మదనమోహన్ రావు. ఆదేశానుసారంతో సదాశివనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. జెండా ఎగరవేయడం జరిగింది.

నల్ల మహిపాల్ రెడ్డి. మాట్లాడుతూ 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పాటుచేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మువ్వన్నెల జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి. మాజీ



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్. ఉప సర్పంచ్ కుందెన ప్రవీణ్ కుమార్. మండల యూత్ అధ్యక్షులు శ్యాంబాబు. గ్రామ అధ్యక్షులు చిన్న రాజయ్య. ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి జగ్గ బాలరాజ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు. సర్సారెడ్డి. రాజు. బంగారం. లింభారెడ్డి. రెడ్డి. వెంకట్ రెడ్డి. నిఖిల్ రెడ్డి. కర్ణాకర్ రావు. బైరు. బాలాజీ. గణేష్. సురేష్. ప్రభు స్వామి. బాలు. అధికారులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తడి హిప్పర్గ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం, దుస్తుల పంపిణీ

**బిచ్కుంద జూన్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని. తడి హిప్పర్గ గ్రామంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు చేసిన త్యాగాల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ




పరిశుభ్రత, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తున్న సిబ్బంది సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి అభినందించారు. అలాగే గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులను అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి. జాదవ్.మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, కంబ్లె మధుకర్. గ్రామ ప్రజలు కలిసి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో గ్రామ స్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, విమల. జయశ్రీ.పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని అన్నారు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, రహదారులు వంటి రంగాల్లో తెలంగాణ రాష్ట్రం విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్., పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు,విమల. జాయిశ్రీ పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ, అమరవీరుల స్మరణ, గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం, దుస్తుల పంపిణీ కార్యక్రమాలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వేడుకలను ముగించారు.

## దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్

**హైదరాబాద్ :** పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. భారతదేశ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అంటున్న ముఖ్యమంత్రి ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలి. మరి అద్భుతమైన సెక్రటేరియట్, అమరవీరుల స్థూపం, 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ లను తొలగిస్తారా? లేకుంటే యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా రాష్ట్రాన్ని మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టును కూలుస్తారా? తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు కేసీఆర్ ఆనవాళ్ళు ఉంటాయి. కాయకష్టం చేసి రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయలేని, కనీసం గోనె సంచులు కూడా అందించలేని స్థితిలో అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పండబెట్టి తొక్కే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## హత్య కేసు... నలుగురు నిందితులు అరెస్ట్

**సికింద్రాబాద్ :** మల్కాజిగిరి కమిషనరేట్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు 24గంటల్లోనే ఛేదించారు. ప్రధాన నిందితుడు పంగ సాయి అఖిల్ తో పాటు మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ మృతుడు శ్రవణ్ కుమార్ తన తండ్రితో కలసి వేడుకలకు డెకరేషన్ పనులు నిర్వహించేవారు. వీరి ఇంటి ముందే ఉండే నిఖిల్ బీటెక్ రెండవ సంవత్సరంలోనే చెడు సహవాసం, దుర్వ్యసనాలకు అలవాటు పడి తన చదువుకు స్వస్తి పలికాడు. జులయిగా తిరుగుతూ గంజాయికి సైతం అలవాటు పడ్డాడు. శ్రవణ్ సోదరిని పలు మార్లు వేధింపులకు గురి చేశాడు. ఈ విషయం తెలుసుకొని శ్రవణ్ నిఖిల్ ను పలుమార్లు మందలించడం జరిగింది. ఆదివారం శ్రవణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తీర్థ యాత్రకు వెళ్లి రాత్రి ఇంటికి చేరుకున్నారు. అదే సమయంలో శ్రవణ్ సోదరిని మరొక్కసారి వేధించడం, దూషించడం చేయడంతో శ్రవణ్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నిఖిల్ తో గొడవ పడ్డారు. అక్కడి నుండి నిఖిల్ వెళ్లిపోవడం జరిగిందన్నారు. 11.45గం. ల సమయంలో అక్కడికి వచ్చిన శ్రవణ్ విషయం తెలియడంతో నిఖిల్ ను మందలించడం అతడు ఉన్న చోటుకు వెళ్లాడు. అప్పటికే చేతిలో కత్తి పట్టుకొని తన స్నేహితులతో కలిసి వేచిఉన్న నిఖిల్ శ్రవణ్ పై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తమ విచారణలో తేలిందన్నారు. 8కత్తి పోట్లతో తీవ్ర రక్తస్రావమైన శ్రవణ్ కుమార్ స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు హుటాహుటిన గాంధీ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 5గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని చెప్పారు. శ్రవణ్ కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్ స్పెక్టర్ వెంకటేష్ నోముల ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి 24 గంటల్లోనే కేసును ఛేదించినట్లు వెల్లడించారు. కాలనీలు, బస్తీలతో తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉన్నదని తెలిపారు. గ్రూపులుగా ఏర్పడి గంజాయి, మత్తు పానియాలకు అలవాటు తమ బంగారు భవిష్యత్ ను యువత నాశనం చెదుకుంటుందని అన్నారు. ఇటువంటి ఘటనలు, సందర్భాలు తమ దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయాలని సూచించారు.

## డాలస్‌లో మహాత్మాగాంధీ స్మారక స్థలిని సందర్శించిన కోమటి జయరాం

**జాతిపితకు ఘన నివాళులు**

డాలస్: ఉత్తర అమెరికాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన కోమటి జయరాం... తొలిసారిగా అర్వింగ్ (డాలస్) లోని జాతిపిత మహాత్మా గాంధీ స్మారక స్థలిని సందర్శించారు. ఈ సందర్భంగా పూజ్య బాపూజీకి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, గవర్నెన్స్ బోర్డు సభ్యులు అనంత్ మల్లవరపు... జయరాంకు స్వాగతం పలికి జ్ఞాపికతో సత్కరించారు. ప్రముఖ వ్యాపారవేత్త రామ్ గుళ్ళపల్లి, పలువురు ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ.. "పుష్కర కాలం పూర్తి చేసుకుంటున్న ఇక్కడి గాంధీజీ స్మారకస్థలి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా వివిధ పార్టీల రాజకీయ నాయకులు సందర్శించిన ఒక స్ఫూర్తి దాయకమైన యాత్రాస్థలంగా పేర్కొన్నారు. ప్రవాస భారతీయుల ఐక్యతకు ఈ మహాత్మా గాంధీ మెమోరియల్ ఒక నిలువెత్తు నిదర్శనమని, ఈ మహత్కార్యాన్ని సాకారం చెయ్యడంలో విశేష కృషి సల్పిన గాంధీ మెమోరియల్ ఛైర్మన్ డా. ప్రసాద్ తోటకూర, వారి కార్యవర్గ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజునే అమరవీరుల స్థూపాన్ని నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు

**ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు**

తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన దుండిగల్ అమరవీరుల స్థూపాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వంటి అత్యంత పవిత్రమైన రోజున కూడా అమరవీరుల స్థూపాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో, ఉద్యమకారులతో కలిసి స్వయంగా స్థూపాన్ని నీటితో శుభ్రం చేసి అమరవీరులకు పుష్పాంజలి ఘటించినట్లు తెలిపారు.×తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన రోజునే అమరవీరుల స్మారక స్థూపం నిర్లక్ష్యానికి గురికావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కూడా అమరవీరుల స్థూపాన్ని పట్టించుకోకపోతే మరెప్పుడు పట్టించుకుంటారు? తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఇదేనా ప్రభుత్వం ఇచ్చే గౌరవం? అని శంభీపూర్ రాజు ప్రశ్నించారు.×అమరవీరుల స్థూపాల సంరక్షణను విస్మరించడం అంటే కేవలం ఒక నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడం కాదు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, అమరవీరుల త్యాగాలను, ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని అవమానపరచడమేనని మండిపడ్డారుతెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇకనైనా నిర్లక్ష్య వైఖరిని వీడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అమరవీరుల స్థూపాల సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.×తెలంగాణను సాధించిన అమరవీరుల త్యాగాలను మరచిపోయే ప్రభుత్వాలను చరిత్ర ఎన్నటికీ క్షమించదని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హెచ్చరించారు.

## ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

**మండిపడ్డ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్**

**హైద్రాబాద్ :** రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్న నెపంతో, దాన్ని నింపుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోందని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్ మండిపడ్డారు.పార్టీ రాష్ట్ర కార్యాలయం మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీజేపీ ఉద్యోగుల హెల్త్ కార్డులకు వ్యతిరేకం కాదని, కానీ దానికి ఒక సరైన ప్రణాళిక ఉండాలని ఆయన పేర్కొన్నారు. కనీసం జీఓ ఆర్డర్ లేకుండా, హెల్త్ కేర్ ట్రస్ట్ గానీ, ఒక సీఈఓను గానీ నియమించకుండా ఈ ప్రక్రియను నడపడం ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులతో చర్చలు జరిపి, ఎంపానెల్డ్ ఆసుపత్రుల జాబితాను, రోగాల వారీగా ప్యాకేజీల వివరాలను వెంటనే పబ్లిష్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ప్రీమియం తీసుకోకుండా 'ఆయుష్మాన్ భారత్' ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్యం అందిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజల జేబులు గుల్ల చేస్తోందని విమర్శించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967